క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ


నిరంజన్‌వలి

మోత్కూరు : మోత్కూరు ఎంపీడీఓగా ఎండీ నిరంజన్‌వలి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కాగా ఇప్పటివరకు ఇన్‌చార్జి ఎంపీడీఓగా బాధ్యతలు నిర్వహించిన పి.శంకరయ్యను పలువురు సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో పద్మావతి, ప్రభాకర్‌రెడ్డి, ఏపీఓ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఆలేరురూరల్ : మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఎం పట్టణ అధ్యక్షుడు ఎంఎ ఇక్బాల్ అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సీజనల్ వ్యాధులతో ప్రజలు డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియాతో బాధపడుతుంటే అధికారులు, పాలకవర్గం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో మోరిగాడి రమేష్, తాళ్లపల్లి గణేష్, కాసుల నరేష్, గణేష్, బాలరాజు, విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు.. సమ సమాజ నిర్మాతలు


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు

మోత్కూరు : ఉపాధ్యాయులు సమ సమాజ నిర్మాతలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి చైర్మన్ డాక్టర్ లక్ష్మీనర్సింహా రెడ్డి అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి, యాదమ్మ దంపతులు శుక్రవారం సూరోజు తిరుపతయ్య, రవికుమార్ జ్ఞాపకార్థం మండలంలోని బుజిలాపురం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పి.సత్యనారాయణ, ఉపాధ్యాయులు నర్సింహా రెడ్డి, రవి, కరుణాకర్, ఎ.భవాని, జి.వెంకటేశ్వర్లు, ఎం.వెంకటేశ్వర్లు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణిలను సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చేతరాశి అంజయ్య, సుబ్రహ్మణ్యంశర్మ, జహంగీర్, భాస్కరాచారి, యాదమ్మ, మల్లారెడ్డి పాల్గొన్నారు.

బైరు మల్లయ్య ఆశయాలను కొనసాగించాలి

వలిగొండ : కల్లు గీత కార్మిక సంఘం మాజీ అధ్యక్షుడు బైరు మల్లయ్య ఆశయాలను కొనసాగించాలని కల్లుగీత కార్మిక సంఘం నాయకులు మాటూరు బాలరాజు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో స్థానిక కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో బైరు మల్లయ్య వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో మద్దెల రాజయ్య, గాజుల ఆంజనేయులు, పల్సం స్వామి గౌడ్, కొండూరు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని రంగారెడ్డి స్మారక భవనంలో కల్లు గీత కార్మిక సంఘం నాయకుడు బైరు మల్లయ్య వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం నాయకులు రాగీరు కిష్టయ్య, బత్తుల లక్ష్మయ్య, అంతటి అశోక్, మల్లెగోని లక్ష్మయ్య, గోపగోని లక్ష్మణ్, సైదులు, పి.మధు, శివకుమార్, అంజయ్య, స్వామి, రమేష్, సతీష్, శంకరయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి

మోత్కూరు : విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకునేందుకు ఇంటర్మీడియట్ దశే కీలకమని ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రీతి స్వరూప్ అన్నారు. శుక్రవారం మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జి.ప్రభాజస్టిస్ అధ్యక్షతన కళాశాల రాష్ట్ర కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రేరణ, వ్యక్తిత్వ వికాసంపై మొదటి విడత అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల స్టూడెంట్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ అంజయ్య, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.నర్సింహ రెడ్డి పాల్గొన్నారు.

దివీస్ సేవలు అభినందనీయం

చౌటుప్పల్ రూరల్: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దివీస్ పరిశ్రమ అందిస్తున్న సేవలు అభినందనీయమని విద్యా కమిటీ చైర్మన్ జయమ్మ అన్నారు. మండలంలోని చిన్నకొండూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, వాటర్‌బాటిల్స్, స్కూల్ బ్యాగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రాంతి, కుమారస్వామి,శైలజ, దివీస్ అధికారులు ఎస్.సాయికృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గాయత్రి బాలికల కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

భువనగిరి : పట్టణంలోని గాయత్రి బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు శుక్రవారం ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాంటెండెంట్ ఎస్‌బిఐ మల్లేశం, వేణు రెడ్డి, నవీన్ కుమార్, వెంకటరాజు, గౌద సంపత్ కుమార్, వెంకటేశం, శ్రీకాంత్, ఉపేందర్ రెడ్డి, సత్యనారాయణ, పట్టాభి, అన్వర్, రమేస్, శ్రావణి, విజేత, పవిత్ర, పావని పలువురు అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతిని పూజిద్దాం

● ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి


భువనగిరిటౌన్ : మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్

భువనగిరిటౌన్ : మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం భువనగిరి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. అనంతరం ఇందిరానగర్‌లో కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కమిషనర్ రామాంజుల రెడ్డి, కొత్త బాలరాజు, సోమయ్య, బ్యాంకు మేనజర్ మహేష్, గ్యాస్ చిన్న పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులనే పూజించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్ పేర్కొన్నారు.జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం భువనగిరి రైతు బజార్‌లో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, కుమ్మరి శాలివాహన సంఘం మాస్టర్ ట్రైనర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణ కేంద్రంలో శుక్రవారం లయన్స్ క్లబ్, భారత్ సేవా సహకార ఫోరం ఆధ్వర్యంలో వేర్వేరుగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు స్వచ్ఛంద సంస్థలు,యువజన సంఘాలు, దాతలు కృషి చేయాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమతున్నాయన్నారు. కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహ రెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కొసునం రాంరెడ్డి, ట్రినిటీ స్కూల్ చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల, వైద్యురాలు డాక్టర్ శ్వేతప్రియాంక -సుధీర్‌కుమార్, దాచేపల్లి ప్రకాష్, బొబ్బిళ్ల మురళి, నాంపల్లి రమేష్, తిరందాసు జగన్నాథ్ అతహర్‌పాషా, రమేష్, గోశిక కరుణాకర్, ఉప్పు ఆంజనేయులు, కాసుల వెంకటేశం, శ్రీనివాస్‌చారి, కటకం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి

ఆలేరురూరల్ : పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణనాథులను ప్రతిష్ఠించి పూ జించాలని ఇన్‌చార్జ్ హెచ్‌ఎం సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన విగ్రహాలను చెరువులు, కుంటలో వేయడంతో నీరు కలుషితమవుతుందన్నారు. మట్టి వినాయకులనే పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందామని ఎన్‌సీసీ క్యాడెట్లు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దూడల వెంకటేష్, సత్యనారాయణరెడ్డి, రంగయ్య, నరేంద్రస్వామి, సైదులు, రాధిక, స్వర్ణలత, శంకర్ పాల్గొన్నారు.


చౌటుప్పల్ : మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు



ఆలేరు జెడ్పీ హైస్కూల్‌లో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో సహస్ర వేదిక్ సేవా సమితి ఆధ్వర్యంలో క్లోం విజయ్‌రెడ్డి సహకారంతో శుక్రవారం మట్టి గణపతి విగ్రమాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహస్ర వేదిక్ సేవా సమితి వ్యవస్థాపకుడు ఉష్కాగుల గిరిబాబు, రాసాల యాదయ్యసాగర్, కొగూరి శ్రవణ్‌కుమార్ , యాదగిరిసాగర్, బద్దం యాదయ్య, గొల్లురి యశ్వంత్, శికిలమెట్ల వెంకటేష్, ఇదుకుల్ల సురక్షితం, గట్టు జగన్నాథం, పొట్ట యాదగిరి, బద్దం శివప్రసాద్, రాపర్తి నవనీత్, వీరమల్ల ఓంకార్ పాల్గొన్నారు.

వలిగొండ : మట్టి వినాయ కులనే పూజించాలని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు బచ్చు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బాశెట్టి శ్రీధర్ సౌజన్యంతో ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాదం పండు, గజ్జెల అమరేందర్, బాశెట్టి మనోహర్, గజ్జెల శ్రీధర్, అపిశెట్టి సంతోష్, చీకటిమల్ల హరిబాబు, బెలిద లవకుమార్, బెలిద రాజు, చీకటిమల్ల రాజు, రేగూరి అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయ ఆవరణలో శనివారం ఉదయం అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు జోగు రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

చౌటుప్పల్ : పట్టణంలోని పలు విద్యాసంస్థల్లో శుక్రవారం ముందస్తుగా వినాయక చవితి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున హైస్కూల్, ట్రినిటీ స్కూల్, గ్రీన్‌గ్రోవ్ స్కూల్, కృష్ణవేణి పాఠశాలలలో మట్టితో వినాయక విగ్రహాలను తయారు చేసి ప్రతిష్ఠించారు. శివపార్వతులు, వినాయక వేషధారణలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. కార్యక్రమాలలో ఆయా విద్యాసంస్థల నిర్వాహకులు మల్లారెడ్డి, కృష్ణారావు, ఉజ్జిని మంజుల, గోపాల్‌రెడ్డి, బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి, గుత్తా కవిత, ప్రిన్సిపాళ్లు లక్ష్మి, దేవి పాల్గొన్నారు.


భువనగిరి టౌన్ : మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న అదనపు కలెక్టర్ గంగాధర్

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో నల్ల నువ్వులు, అప్పడాలతో తయారు చేసిన వినాయక విగ్రహానికి శుక్రవారం అర్చకుడు పారునంది లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన వృద్ధ చేనేత కార్మికుడు జెల్లా నాందేవ్ వినాయక చవితి సందర్భంగా శుక్రవారం నూలుదారాన్ని ఉపయోగించి వినాయకుడి ప్రతిమను తయారు చేసి తన భక్తిని చాటుకున్నాడు.


సంస్థాన్‌నారాయణపురం : మట్టి వినాయక విగ్రహాలను అందజేస్తున్న సేవాసమితి సభ్యులు


వలిగొండ : మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు


మోత్కూరు : పెద్దమ్మ తల్లి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నవరాత్రోత్సవాలకు ముస్తాబు


చౌటుప్పల్ : గణపతి విగ్రహాన్ని మండపానికి తరలిస్తున్న నిర్వాహకులు

భూదాన్‌పోచంపల్లి : మండలవ్యాప్తంగా గణేశ్ నవ రాత్రోత్సవాలను నిర్వహించేందుకు వినాయక ఉత్సవకమిటీ నిర్వాహకులు మండపాలను ముస్తాబు చేశారు. భారీ సెట్టింగులు, విద్యుద్దీపాలతో మండపాలను అలంకరిస్తున్నారు.

యాదగిరిగుట్ట : వినాయక చవితిని పురస్కరించుకొని మున్సిపాలిటీలో శుక్రవారం మండపాలు సిద్ధమయ్యాయి. శనివారం మహాగణపతికి ప్రత్యేక పూజలు చేసి, ఆయా మండపాలలో వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

రామన్నపేట : పట్టణంలోని వివిధ కాలనీల్లో ప్రతిష్ఠించేందుకు తెచ్చిన గణనాథులను నిర్వాహకులు రామన్నపేట బస్టాండ్‌లో ఉంచారు. శనివారం గణనాథులను బస్టాండ్ నుంచి ఊరేగింపుగా తీసుకువెళ్లి మండపాలలో ప్రతిష్ఠించనున్నారు.

చౌటుప్పల్ : వినాకయ చవితి ఉత్సవాల్లో ప్రతిష్ఠించేందుకు చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి శివసేన యూత్ ఆధ్వర్యంలో 22 ఫీట్ల ఎత్తయిన వినాయక విగ్రహాన్ని రూ.1.95లక్షలకు కొనుగోలు చేశారు. హైదరాబాద్‌లో ఖరీదు చేసిన ఈ విగ్రహాన్ని జాతీయ రహదారి మీదుగా తంగడపల్లికి చేర్చేందుకు రెండు రోజుల సమయం పట్టినట్లు యూత్ సభ్యులు తెలిపారు.

సీహెచ్‌సీని వంద పడకల ఆస్పత్రిగా మార్చాలి

ఆలేరురూరల్ : ఆలేరు సీహెచ్‌సీని వందపడకల ఆస్పత్రిగా మార్చాలని పీవైఎల్ జిల్లా కార్యదర్శి బేజాడీ కుమార్ అన్నారు. శుక్రవారం న్యూడెమోక్రసీ కార్యాలయంలో నిర్వహించిన పీవైఎల్ జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, బాలకృష్ణ, శివ, వెంకటేష్, శివ, కృష్ణ, మధు, రమేష్ పాల్గొన్నారు.

చోరీ కేసులో ఇద్దరు అరెస్టు

మోత్కూరు: మహిళ మెడలోని పుస్తెలతాడును చోరీ చేసిన ఇద్దరిని పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. రామన్నపేట సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. అనాజిపురం చౌరస్తాలో పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా సిద్దిపేటకు చెందిన పున్న రవి, యాదగిరిగుట్ట మండలం మల్లాపురానికి చెందిన చింత మధు కారులో అనుమానాస్పదంగా కనిపించారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. ఈమేరకు మోత్కూరు మండలంలోని అనాజిపురం-ముషిపట్ల గ్రామాల మధ్య గత నెల 29న అడ్డగూడూరుకు చెందిన ఆసర్ల మల్లయ్య, సోమక్క టీవీఎస్ ఎక్సెల్‌పై ముశిపట్లకు వెళ్తుండగా వారిని వెంబడించి మహిళ మెడలోని మూడు తులాల పుస్తెలతాడును చోరీ చేసినట్లు వారు అంగీకరించారు. ఈమేరకు వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సీఐ తెలిపారు. వారి నుంచి 3 తులాల పుస్తెల తాడు రికవరీ చేసినట్లు చెప్పారు. సమావేశంలో ఎస్‌ఐ దొమ్మినేటి నాగరాజు, ఏఎస్‌ఐ వెంకన్న, హెడ్‌కానిస్టేబుల్ నర్సింహ, సిబ్బంది ఉన్నారు.

ర్యాలీని జయప్రదం చేయాలి

ఆత్మకూరు(ఎం): ఈ నెల 10, 11న తేదీల్లో తలపెట్టిన బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని మూసీ ప్రక్షాళన-ప్రత్యామ్నాయ గోదావరి జలాల సాధన వేదిక జిల్లా కో-కన్వీనర్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని కూరెళ్లలో ర్యాలీకి సంబంధించిన కరపత్రాన్ని ఆ విష్కరించారు. కార్యక్రమంలో వేముల భిక్షం, గోవర్ధన్, రాములు, సత్యనారాయణరెడ్డి, బీరయ్య, ఎల్లయ్య, సత్తయ్య, సాయిలు పాల్గొన్నారు.

మూసీ నది ప్రక్షాళన చేపట్టాలి

వలిగొండ : ప్రభుత్వం మూసీ నది ప్రక్షాళన చేపట్టాలని మూసీ ప్రక్షాళన గోదావరి జలాల సాధన వేదిక జిల్లా కన్వీనర్ మాటూరి బాల్ రాజు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని మార్కెట్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా స్వచ్ఛమైన నీటిని అందించిన మూసి ప్రస్తుతం మానవ వ్యర్థాలు, పరిశ్రమల వ్యర్థ పదార్థాలతో విష కాలుష్యంగా మారిందన్నారు. కార్యక్రమంలో ఎండీ జహంగీర్, బట్టు రాం చంద్రయ్య, సిర్పంగి స్వామి, కొండమడుగు నర్సింహ, కల్లూరి మల్లేశం, మేక అశోక్ రెడ్డి, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మద్దెల రాజయ్య, దయ్యాల నర్సింహ, గడ్డం వెంకటేష్, వెంకట్ నర్సు, గాడి శ్రీనివాస్, సురేందర్, శ్రీశైలం రెడ్డి, కవిడే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పోచంపల్లిని సందర్శించిన విద్యార్థులు


చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న విద్యార్థులు

భూదాన్‌పోచంపల్లి : హైదరాబాద్‌లోని సెయింట్ ఫ్రాన్సిస్ డిగ్రీ కాలేజీ చెందిన 80 మంది విద్యార్థులు ఇండస్ట్రీయల్ ఫీల్డ్ విజిట్‌లో భాగంగా ఎక్సోడెస్ ఎడ్వెంచర్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పోచంపల్లిని సందర్శించారు. చేనేత సహకార సంఘం , చేనేత గృహాలు, రూరల్ టూరిజం పార్కును పరిశీలించారు. అక్కడ మగ్గాలపై తయారవుతున్న చేనేత వస్త్రాలు, ఇక్కత్ డిజైన్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎక్సోడెస్ ఎడ్వెంచర్ సంస్థ ప్రతినిధి జాకబ్, కాలేజీ ఫ్యాకల్టీ శిరీష మాట్లాడుతూ చేనేత కార్మికుల కష్టాలు, వారి జీవనస్థితిగతులు, చేనేత వస్త్రాల తయారీలో వారి అవలంభిసుతన్న పద్ధతులు, నైపుణ్యాలు, మార్కెటింగ్, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అధ్యయనం చేయడానికి వచ్చినట్లు తెలిపారు.

జిట్టా బాలకృష్ణారెడ్డికి ఘన నివాళి


యాదగిరిగుట్ట : జిట్టా బాలకృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


మోత్కూరులో..

యాదగిరిగుట్ట: తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్‌ఎస్ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి మృతికి సంతాపం తెలుపుతూ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, శ్రీధర్‌గౌడ్, బండ రామస్వామి, కల్వకొలను సతీష్‌రాజ్, గ్యాదపాక క్రాంతి, బండి వాసు, ఎస్‌కే బాబా, చిట్యాల చిరంజీవి, గొరారం భిక్షపతి, రాజాశేఖర్, చుక్కల అయిలయ్య పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : తెలంగాణ ఉద్యమ నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి మృతికి సంతాపం తెలుపుతూ మండలంలోని బస్వాపురం గ్రామంలో ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కస్తూరి పాండు, రాంచంద్రయ్య, శ్రీశైలం, విజయ్ కుమార్, దుర్గపతి చంద్రయ్య, లక్ష్మీనర్సయ్య, మద్రి వెంకటేష్, రాంపల్లి గణేష్, బాలమల్లయ్య పాల్గొన్నారు.

బొమ్మలరామారం : తెలంగాణ ఉద్యమ నాయకుడు జిట్టా బాలకృష్ణా రెడ్డి మృతికి సంతాపం తెలుపుతూ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద శుక్రవారం పలువురు నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి చిత్ర పటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, కృష్ణారెడ్డి, పోలగోని వెంకటేష్‌గౌడ్, రాజమల్లారెడ్డి, మన్నె శ్రీధర్, భరత్ కుమార్,కట్టా శ్రీకాంత్ గౌడ్, మేకల ధన్‌రాజ్, వెంకట్‌నర్సింహ్మారెడ్డి, రమేష్‌గౌడ్, మహేష్‌గౌడ్, దయాకర్ రెడ్డి, పాపిరెడ్డి, ర మేష్, శేఖర్ రెడ్డి, మనుక రాజు యాదవ్ పాల్గొన్నారు.

వలిగొండ:. తెలంగాణ ఉద్యమనాయకుడు, బీఆర్‌ఎస్ నాయకుడు జిట్టా బాలకృష్ణా రెడ్డి మృతికి సంతాపంగా శుక్రవారం మండల కేంద్రంలో వివిధ పార్టీల నాయకులు, అభిమానులు, జర్నలిస్టులు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వెంకట్ రెడ్డి, డేగల పాండు, అయిటిపాముల సత్యనారాయణ, ప్రభాకర్, వెంకటేష్, ఎండీ అఫ్రోజ్, నరేష్ రెడ్డి, రాపోలు సుదర్శన్, కూర శ్రీను, సత్యనారాయణ రెడ్డి, నాగేల్లి వలి, హనుమంతు, సాయిని యాదగిరి, కాసుల వెంకన్న, పబ్బు స్వామి, పల్సం రాజు, శీలం స్వామి,మునుకుంట్ల అశోక్,అబ్దుల్ సమద్, గంగాపురం బుచ్చిబాబు, అరుణ్ , భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మండల కేంద్రంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం జిట్టా బాలకృష్ణారెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, బీసీ రిజర్వేషన్ సమితి నాయకులు నోముల రమేష్, పురుగుల కృష్ణ, అల్లె యాదయ్య, రవిప్రసాద్, ఇటికాల రాజు, సి.హెచ్.ముత్తయ్య, అంజయ్య, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు. జిట్టా బాలకృష్ణా రెడ్డి మృతికి బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు బయ్యని చంద్రశేఖర్ ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు.

రామన్నపేట : తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి మృతికి సంతాపంగా శుక్రవారం రామన్నపేట మండల కేంద్రంలో పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకుడు ఎస్‌కే చాంద్, బీసీసంఘం నాయకులు కూనూరు శ్రీనివాస్‌గౌడ్, రాఘవుల అనంత కుమార్, సుర్వి స్వామిగౌడ్, సర్ద క్రిష్ణ, మల్లం సైదులు, డి.నర్సింహ తదితరులు పాల్గొన్నారు.


భువనగిరి రూరల్ : జిట్టా బాలకృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


వలిగొండలో..

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

భువనగిరి రూరల్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఊర్మిల, డాక్టర్ కాంచన లక్ష్మి అన్నారు. మండలంలోని మన్నెవారిపంపు గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పర్వీన్, ఏఎన్ఎం కీరణ్మయి, సెకండ్ ఏఎన్ఎం సునంద, అంగన్‌వాడీ కార్యకర్త వై.పద్మ, ఆశ కార్యకర్త జానకి తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ మాసోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ జోత్స్న మాట్లాడారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

గుండాల : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యాకుపాషాభేగం అన్నారు. శుక్రవారం మండలంలోని బ్రాహ్మణపల్లి అంగన్‌వాడి కేంద్రం-2, గుండాల అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షమీమ్‌భేగం, అంగన్‌వాడి టీచర్లు మహేశ్వరి, సునీత తదితరులు పాల్గొన్నారు.


మోటకొండూర్ : ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని రాంనగర్, మహమ్మాయికాలనీ అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ అభియాన్ మాసోత్సవంలో భాగంగా శుక్రవారం గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, అంగన్‌వాడీ టీచర్లు పారిజాత, శివరాణి, ఆయాలు సత్యలక్ష్మి, సంతోష పాల్గొన్నారు.

మోటకొండూర్: ప్రతిఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. శుక్రవారం మండలంలోని చాడ గ్రామంలో పోషకాహార మాసోత్సవాన్ని నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శోభ, లలిత, తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కప్రాయపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ మోత్కూరు ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ మాసోత్సవంపై శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించాలని సీడీపీఓ జోత్స్న అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చౌల్లరామారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషకహారం మాసోత్సవంపై అంగన్‌వాడీ సిబ్బందికి, ఏఎన్ఎంలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మధురమ్మ, ఏఎన్ఎంలు జ్యోతి, లలిత, అంగన్‌వాడీ టీచర్లు నిరిక్షిణ , సీహెచ్ కవిత , మహలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నిరుపేదలకు భూములు పంపిణీ చేయాలి

గుండాల : మండలంలోని సీతారాంపురం గ్రామ రెవెన్యూ పరిధిలోని 179 సర్వే నంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామస్తులు శుక్రవారం తహసీల్దార్ జలకుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేణు, రాంమల్లయ్య, కె.రాములు, ఎం.సురేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల అడ్డగింత

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల ఎక్స్‌రోడ్డు వద్ద ఉన్నటువంటి బృందావన్ కాల్వ వద్ద కల్వర్టు నిర్మించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పాటిమట్ల గ్రామ రైతులు రోడ్డు నిర్మాణ పనులను అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు రాచకొండ బాలరాజు, నాగపురి కృష్ణ, రోశయ్య పాల్గొన్నారు.

తరగతుల ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి

చౌటుప్పల్ : ఈ నెల 9న హైదబాద్‌లో జరిగే ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ తరగతుల ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన చేనేత ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో చేనేత నాయకులు భారత వాసుదేవ్, శ్రావణ్‌కుమార్, సామల భాస్కర్, జయశంకర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

చేనేత మిత్ర పథకాన్ని పునః ప్రారంభించాలి

మోత్కూరు : చేనేత మిత్ర (త్రిఫ్ట్) పథకం ఆగస్టు నెలలో ముగిసినందున ఈ త్రిఫ్ట్ పథకాన్ని ప్రభుత్వం వెంటనే పునః ప్రారంభించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. శుక్రవారం మోత్కూరులో జరిగిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం నాయకులు వంగరి రాములు, పసునూరి నారాయణ, పసునూరి రమేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం

చౌటుప్పల్ రూరల్: కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని దండుమల్కాపురం, దేవలమ్మ నాగారం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, రాజుగౌడ్, బోయ దేవేందర్, చెన్నగోని అంజయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి,జక్క సుధాకర్‌రెడ్డి, రాజు, జంగారెడ్డి పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలని వినతి

చౌటుప్పల్ : మండల పరిధిలోని కైతాపురం గ్రామంలో కాలుష్యాన్ని వదులుతున్న శివ పాలిమర్స్ ప్లాస్టిక్ పైపుల కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామానికి చెందిన రైతు తగరం నాగరాజు శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. పరిశ్రమ వదులుతున్న కాలుష్యంతో తనకు పంట నష్టం జరుగుతుందని తెలిపారు.

చికిత్స పొందుతున్న యువకుడు మృతి

అడ్డగూడూరు: పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. అడ్డగూడూరు మండల పరిధిలోని వెల్దేవి గ్రామానికి చెందిన గంటా వినోద్ (23) హైదరాబాద్‌లో క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం హైదరాబాద్ నుంచి తన స్వగ్రామానికి వచ్చాడు. సోదరి పెళ్లి విషయంలో ఆమె తన మాట వినకపోవడంతో వినోద్ మనస్తాపానికి గురయ్యాడు. అదే గ్రామంలో ఉన్న తన అమ్మమ్మకు తాను పురుగుల మందు తాగినట్లు ఫోన్ చేసి తెలిపాడు. కుటుంబసభ్యులు వెంటనే అక్కడికి చేరుకుని అతడిని చికిత్స నిమిత్తం నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం నల్లగొండకు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతిచెందాడు. మృతుడి బంధువు మల్లేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నాగరాజు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

చౌటుప్పల్ రూరల్: మండలంలోని దండుమల్కాపురం గ్రామానికి చెందిన పలువురికి సీఎం రిలీఫ్ నుంచి మంజూరైన చెక్కులను శుక్రవారం మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పబ్బు రాజుగౌడ్, ఇంద్రసేనారెడ్డి, దేవేందర్ అంజయ్య, భద్రయ్య పాల్గొన్నారు.